క్లుప్తంగా

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగుడాల శివ స్థానిక ఆటోయూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె.భిక్షపతి, రాజ్‌కుమార్, శ్రీను, లఖ్‌వీర్, బాలకృష్ణ, కుమార్, మల్లేశ్, సన్ని, నవీన్, శ్రీను పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మంగళవారం ఓజోన్ పరిరక్షణపై వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు దాసరి మంజుల, రెడ్డిపల్లి సైదులు, దూడల వెంకటేష్, నరేంద్రస్వామి, పోరెడ్డి రంగయ్య, స్వర్ణలత, సత్యనారాయణ, పూల నాగయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛ హీ సేవ కార్యక్రమం

రామన్నపేట : మండలవ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛ హీ సేవ పక్షోత్సవాలను నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుతామని, వీధుల్లో చెత్తవేయమని, వేయనీయమని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ప్రత్యేకాధికారులు రవూఫ్‌అలీ, వి.వెంకటరమణ, బి.గాలయ్య, ఆశిష్‌రాఘవ, కె.జ్యోత్స్న, కె.వెంకటేష్, శివగణేష్, సురేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఎం. రాజారామ్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థు లకు అందిస్తున్న వంటలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు నాయక్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ భగవాన్ జయంతి



పూజలు చేస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని విశ్వకర్మ హాస్టల్ సంఘ భవనంలో, వడ్రంగి సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం విశ్వకర్మ భగవాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విశ్వకర్మ సంఘ ట్రస్ట్ శాశ్వత సభ్యులు కుందారపు కృష్ణాచారి, కేమోజు అంజయ్య, కార్యదర్శిలు వెల్దుర్తి రఘునాథ్, సొల్లేటి గోవర్ధన చారి, మనుమయ సంఘ జిల్లా అధ్యక్షుడు ఒడ్లోజు ఉపేంద్ర చారి, వడ్రంగి సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటాచారి, స్వర్ణకార సంఘ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తంగెళ్లపల్లి శ్రీనివాస్ చారి,కటిక మూజు ప్రతాప్, బ్రహ్మచారి, నరేందర్,కుందారపు ప్రవీణ్, ఆంజనేయులు, నాగార్జున చారి ఆంజనేయులు గోపాల్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రవణ్, దాసోజు బిక్షమాచారి, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరి: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిరియాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు 15 రోజుల్లో విధుల్లో చేరాలని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ నిబంధనలు పాటించకుండా గడువు ముగిసిన తర్వాత చేరడం జరుగుతుందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అర్హత ఉన్న సాధారణ ఉపాధ్యాయులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వస్తామని హెచ్చరించారు.

ఆస్పత్రికి కుర్చీల బహూకరణ

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన దాత పల్లెర్ల వెంకన్న తన సోదరుడు పల్లెర్ల వీరయ్య జ్ఞాపకార్థం మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలను బహూకరించారు. కార్యక్రమంలో డాక్టర్లు హేమంత్‌కుమార్, అమరావతి పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆవరణలో నూతనంగా నిర్మించిన గోదాం, వాణిజ్య సముదాయ ప్రారంభోత్సవాన్ని విజయవంత చేయాలని ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సహకార సంఘం కార్యాలయంలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, ఆకుల వెంకటేశ్వర్లు, జిట్ట లక్ష్మయ్య, ముత్తయ్య, పురుగుల మల్లయ్య, తాళ్లపల్లి స్వామి, బండ పద్మ, సీతఓ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ‘తెలంగాణ ప్రజాపాలన’

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



యాదగిరిగుట్ట : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య



చౌటుప్పల్ : జాతీయ జెండా ఆవిష్కరణలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి,తదితరులు



భూదాన్‌పోచంపల్లి : జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి



గుండాల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి కె.శామ్యూల్



యాదగిరిగుట్ట : మున్సిపల్ కార్యాలయంలో..



మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న చైర్‌పర్సన్ గుర్రం కవిత



మోటకొండూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



చౌటుప్పల్ రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి పి.రవీందర్



అడ్డగూడూరు : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శేషగిరి రావు



రామన్నపేట : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



ఆలేరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



చౌటుప్పల్ : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి



భువనగిరిటౌన్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ



బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేకాధికారి



భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్



ఆత్మకూరు(ఎం) : జెండాకు వందనం చేస్తున్న అధికారులు



వలిగొండ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి, మిట్ట వెంకటయ్య గౌడ్, రేపాక స్వామి, సత్యనారాయణ, బాలయ్య, గడ్డం చంద్రం, అశోక్, బండ రామస్వామి, రమేష్, సిద్దులు, నజీర్, కరుణాకర్, శ్రీనివాస్, అంకం నర్సింహ, వీరేశం, శ్రీశైలం, బిట్టు కుమార్, వాసు, కృష్ణస్వామి, కన్నప్ప, రాజు, సీహెచ్ చిరంజీవి, శేఖర్ పాల్గొన్నారు.

మోత్కూరు : సచివాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు కొండా సోంమల్లు, మర్రి అనిల్‌కుమార్, మంచె గోవర్ధన్, శైలజ, కట్టా ఇంద్రజ్యోతి, దాసరి తిరుమలేష్, సామ పద్మారెడ్డి, మల్లయ్య, విద్యాసాగర్, శోభన్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్లు తిరుమలేష్, బాలలక్ష్మి, గోపాల్ గౌడ్, మధుసూదన్‌రెడ్డి, హరినాథ్, జశ్వంత్, భాస్కర్ గౌడ్, సంతోష్ గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : సచివాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేఖిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సత్యం గౌడ్, జనార్ధన్‌రెడ్డి, దేవగిరి, రవి, పరమేష్, అరవింద్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు నరేష్, మధుసూదన్, క్రాంతి, నర్సింహ్మ, వెంకన్న, నూర్జహాన్, సరిత, మమత పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరి : ఈ నెల 22న వరంగల్‌లో నిర్వహించనున్న విద్యార్థి యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సోనిక, పూజిత, నందిని, మమత, అశ్విని పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్,శ్యాంసుందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, ఫక్కీర్ రాజేందర్‌రెడ్డి, సంతోష్, మహమూద్, రామకృష్ణారెడ్డి,వేణుగోపాల్, నల్లమాస కుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని తంగడపల్లి చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అమ్మనాన్న అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, రమనగోని శంకర్, కౌన్సిలర్లు శ్రీధర్‌బాబు,నాగరాజు, జంగయ్యగౌడ్, చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, చినుకని మల్లేష్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచంసోమయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, ముత్తినేని తిరుమలేష్, చేకూరి మల్లేష్, జక్కా మోహన్‌రెడ్డి, కందుకూరి ప్రకాష్, సజ్జనం మనోహర్, గొడుగు చంద్రమౌళి, యేశబోయిన రమణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథనర్ల నర్సింగ్‌రావు, శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంతోష్, మహమూద్, నల్లమాస కుమార్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు .

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు మణికంఠ గౌడ్, పన్నాల అనంతరెడ్డి, సాల్వేరు ఉపెందర్, తోటకూరి వెంకటేష్, జ్ఞానేశ్వర్, నాగరాజు, కొండల్, ప్రవీణ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ ,ఏలే చంద్రశేఖర్, సీఎస్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, లింగస్వామి, సీలోజు శ్రీరాములు , మచ్చ గిరి, బచ్చు శ్రీనివాస్, మా రోజు అనిల్ కుమార్ ,లోడె లింగస్వామి, లక్ష్మి ,అంజమ్మ, మహేష్ , మైసోల్ల మచ్చగిరి, నాగరాజు, వెంకటేశం పాల్గొన్నారు.



భువనగిరి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిది

రాజాపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం మండలంలోని రేణిగుంట గ్రామంలో గల తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చితలపురి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగ నర్సింహులు, మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, అనురాధ, బాలరాజ్ గౌడ్, పాండు, పోశెట్టి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న జహంగీర్

చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

వలిగొండ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండలంలోని పులిగిల్ల, సుంకిషాల, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన తెలంగాణసాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, దాసరి పాండు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి,గడ్డం వెంకటేష్ , ముత్యాలు, లావుడ్య రాజు,కొమ్మిడి లక్ష్మారెడ్డి, సురేందర్, శ్రీశైలం రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి,కొండే కృష్ణయ్య పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

ఆలేరురూరల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలేరు మండలంలోని కొలనుపాక, శ్రీనివాస్‌పురం, గుండ్లగూడెం గ్రామాల్లో అమరులైన వారిని స్మరిస్తూ వారి స్థూపాల వద్ద నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భట్టుపల్లి అనురాధ, మంగ నర్సింహులు, దూపటి వెంకటేష్, ఇక్బాల్, మాటూరి బాలరాజు, సత్యరాజయ్య, గడ్డం వెంకటేష్, పాల్, తుల సయ్య, చంద్రశేఖర్, రమేష్, శంకరయ్య, యాదగిరి, నర్సయ్య, మల్లేష్, సత్తయ్య, సుధాకర్, మహేందర్, శ్రీరాములు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. జెడ్పీ కార్యాలయంలోని అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు గద్దె నరసింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, బందెల ఎల్లయ్య, వనం రాజు ,వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్ ,పట్టణ కమిటీ సభ్యులు కల్లూరి నాగమణి, రాహుల్, జహంగీర్, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు రాచకొండ కనకయ్య, యాదయ్య, ప్రభాకర్, అంజయ్య, యాదగిరి, చంద్రయ్య, సోమయ్య, సాంబయ్య, సాయిలు, రవి, రంగారెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, అనంతుల అంజయ్య, పెద్ద రామయ్య, గూడెపు కొండయ్య, నర్సయ్య, కొమురయ్య, లక్ష్మయ్య, భిక్షపతి, గౌరయ్య, గురుమూర్తి, రాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని గౌరాయపల్లి, జంగంపల్లి గ్రామాల్లో మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం క్రిష్ణ గౌడ్, బండి జంగమ్మ, కల్లెపల్లి మహేందర్, పెంటయ్య, బండపల్లి నర్సయ్య, పుష్ప, శ్యామల, శ్రీకాంత్, బుల్లె రాములు, గుంటి జహంగీర్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

చౌటుప్పల్ : తెలంగాణరైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.పాషా అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సాయుధ రైతాంగ పోరాట యోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,మునిసిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య, ఎండీ ఖయ్యూం, నందీశ్వర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, దాసరి ప్రకాష్ పాల్గొన్నారు.



మోత్కూరు : అమర వీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాల్లో బాగంగా మంగళవారం మండలకేంద్రంలో బడుగు వెంకటయ్య స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేందర్, ఊట్కూరి నర్సింహ, ఎర్ర రమేష్, సమ్మయ్య, బాలగొని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, వీరమల్ల వెంకటయ్య, వెంకటయ్య, రచ్చ యాదగిరి, శంకర్, పల్లె మల్లేష్, కడగంచి జగన్నాథం, సదానందం, రఘు, కోటయాచారి దశరథ, గాలయ్య, నరసింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారయణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన వారికి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, భారతమ్మ, రాజప్ప, ఎడిజర్ల సాయిలు, మల్లేష్, నాగమణి, మౌనిక, పాల్గొన్నారు.